సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 6 డిసెంబర్ 2024 పేజీలు 8




8

టీడీపీ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు

## గుమ్మడిదుర్రు ఆడబిడ్డ

కందుల కల్పనను ఘనంగా సత్కరించిన పొన్నం బాలాజీ పాందూరు శ్రీనివాసరావు

# నిర్లక్ష్యం వహించొద్దు

- అనుమతి లేకుండా ఒక్క ధాన్యం బస్తా కూడా మిల్లుకు వెళ్లకూడదు
- ధాన్యం సేకరణలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ధాన్యం సేకరణలో నిర్ల క్ష్యం వహించినా, అవకతవకలకు పాల్పడినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బంది, అధికారులను హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం ఆయన కలెక్టరే ట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి తహసిల్దార్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఇతర రెవెన్యూ సిబ్బందితో ధాన్యం సేకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం (ఆర్.ఎస్.కె) నుంచి అనుమతి లేకుండా ఒక్క ధాన్యం బస్తా కూడా మిల్లుకు వెళ్లడానికి వీల్లేదని, దీనిని ఉల్లంఘించినా లేదా దళారులను ప్రోత్సహించినా వెంటనే సంబంధిత అధికారి, సిబ్బందిపై మిగతా 2లో...



## 7న సీఎం పర్యటన

భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు గురువారం గన్నవరం డీఎస్పీ సిహెచ్. శ్రీనివాసరావు, పెనమలూరు సీఐ జె. వి. రమణ, ఇతర పోలీసు అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను పర్యవే క్షించారు. ఈ నెల 7న పెనమలూరు మండలం, కానూరు గ్రామంలోని మురళి రిసార్ట్స్‌లో ఎనర్జీ ఎఫిషియన్సీ మిగతా 2లో..

## 7న మెగా పేరెంట్స్ డే

జిల్లాలో పేరెంట్స్ తప్పనిసరిగా హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రతి పాఠశాలలో ఈనెల 7వ తేదీ మెగా పేరెంట్స్ డే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్ మీకోసం హాలులో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో 1363 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్, అంటే విద్యార్థి ఏ సబ్జెక్టులో బాగా చదువుతున్నది, మిగతా 2లో

## స్వచ్ఛత వైపు సాంకేతిక అడుగులు



స్వచ్ఛత కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో డ్రోన్ సర్వేలన్స్ అవసరం

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్: స్వచ్ఛత వైపు సాంకేతిక అడుగులు వేస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో డ్రోన్ సర్వేలన్స్ అవసరం అని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో స్వచ్ఛ విజయవాడ కొరకు సాంకేతిక నిపుణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ మాట్లాడుతూ స్వచ్ఛతకు సాంకేతికత ఎంతో అవసరమని అందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్‌ని వాడుతూ పారిశు ధ్య నిర్వహణను మెరుగుపరిచే దిశలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పని చేయాలని అని అన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యర్థ నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డ్రోన్ల నిర్వహణను సమన్వయం పరుస్తూ డ్రోన్ సర్వేలెన్సు ద్వారా ప్రస్తుతం ఉన్న సమస్యలను ఎలా తీర్చవచ్చు ఎలా తీర్చగలము లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న వ్యర్థ నిర్వహణలో ఉన్న పలు సమస్యలను వివరించారు. దోమలు పెరగకుండా ఉండేందుకు, బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించేందుకు, కుక్కలు, ఆవుల వివరాలు సేకరించేందుకు, ఇతర అంశాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ సర్వే లైన్స్ పని చెయ్యాలి 2

## 21 నుండి భవాని దీక్షల విరమణ

ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతాలను పరిశీలించిన సీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ది. 21. 12. 2024 తేదీ నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం ది. 25. 12. 2024 తేదీన జరుగు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## నిర్లక్ష్యం వహించొద్దు

క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణ విషయంలో కొంతమంది టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు దళారులను ప్రోత్సహిస్తూ తోడ్పాటు అందిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇంకొంతమంది వారే దళారులుగా అవతారమెత్తి లబ్ధి పొందుతున్నారన్న ఫిర్యాదులు అందాయని, అదే నిజమైతే అట్టి వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దళారులు ఎవరైన రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిస్తే పైఅధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రైతు సేవ కేంద్రం వద్ద నమోదు చేసిన తేమ శాతమే తుది నిర్ణయమని, ఈ విషయంలో మిల్లుల వద్ద ఎలాంటి బేరాలు ఉండకూడదని, రైతుకు నష్టం వాటిల్లేల వ్యవహరించవద్దని కస్టోడియన్ అధికారులకు సూచించారు ప్రస్తుతం యంత్రాల ద్వారా కోసిన పంట ఇంకా 1.2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించవలసి ఉన్నదని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో ధాన్యం సేకరణలో ఒత్తిడిని తగ్గించేందుకు కోతలను వాయిదా వేసుకునేలా రైతులను అవగాహన పరచాలని సూచించారు. తద్వారా వారికి పూర్తి మద్దతు ధర లభించే అవకాశం ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, పౌర సరఫరాల శాఖ అధికారిణి వి పార్వతి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పద్మ దేవి, జిల్లా సహకార అధికారి కే చంద్రశేఖర్, ఏడి మణిధర్ తదితరులు కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.

## 7న సీఎం పర్యటన

సర్వీసెస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉర్జవీర్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండేలా ఎస్పీ పోరంకి ప్రాంతంలోని, యం కన్వెన్షన్ సెంటర్ను సందర్శించారు. భద్రతా చర్యలను సమీక్షించి, అన్ని విభాగాల అధికారులను సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని, పోలీసు అధికారులకు తగిన మార్గదర్శకాలను జారీ చేశారు. ముఖ్యంగా, సమావేశ ప్రాంగణంలో ట్రాఫిక్ నియంత్రణ, సందర్శకుల అనుమతులు, అత్యవసర సేవల కోసం ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి అంశాన్ని పర్యవేక్షించి, సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు.

## స్వచ్ఛత వైపు సాంకేతిక అడుగులు



అని అన్నారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద్ర కార్పొరేషన్ యం సి 1 భాగ్యలక్ష్మి, యం సి 2 దశరథ్ రామి రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శ్రీరామచంద్ర, విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ వెహికల్స్ ఎస్ పాదం, బయాలజిస్ట్ సూర్య కుమార్, డ్రోన్ టీం సభ్యులు, నియో స్కై నిపుణులు శరత్చంద్ర, హను, పాల్గొన్నారు.

### 7న మెగా పేరెంట్స్ డే

ఏ సబ్జెక్టులో వెనుకబడింది విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో చర్చించడానికి ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. తద్వారా విద్యార్థుల యొక్క విద్యభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. మెగా పేరెంట్స్ డే సమావేశాలకు రావలసిందిగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఇప్పటికే ఆహ్వానం పంపడం జరిగిందని, వారి మొబైల్కి ఎస్ఎంఎస్ ద్వారా కూడా తెలియజేయడం జరిగిందన్నారు.కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తొలుత రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా కలెక్టర్ జిల్లాలో మెగా పేరెంట్స్ డే నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు పాల్గొన్నారు

# 21 నుండి భవాని దీక్షల విరమణ




(మొదటిపేజీ తరువాయి)

లక్షలాది భక్తులు అమ్మవారి మాలాధారణ చేసి ఇరుముళ్లను (దీక్షా విరమణ) సమర్పించుకోవడానికి విజయవాడ వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. ఈ నేపథ్యంలో గురువారం పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దేవస్థాన అధికారులు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవాని దీక్ష విరమణ సందర్భంగా హోమగుండాలు ఏర్పాటు చేయు ప్రదేశాన్ని, విరుముడుల స్టాండ్లను ఏర్పాటు చేయు ప్రదేశాన్ని పరిశీలించారు. భవాని భక్తుల ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాలను,, ప్రసాదం కౌంటర్ల ప్రదేశాలు, గిరి ప్రదక్షణ ఏరియాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గిరిప్రదక్షణ సమయంలో రోడ్లపై ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేసారు. గిరిప్రదక్షణ, టెంపుల్ పరిసర ప్రాంతలను పరిశీలించి అమ్మవారి దర్శనానికి వచ్చే భవాని భక్తులకు అమ్మవారి దర్శనం త్వరితగతిన అయ్యేవిధంగా, గిరి ప్రదక్షణ సమయంలో భవాని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు, సలహాలను అందించడం జరిగింది. అదేవిధంగా క్యూలైన్లను, దర్శనం అనంతరం భక్తులు వెళ్ళు మార్గాలను పరిశీలించి, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. గౌతమి షాలి, ఎ.డి.సి.పి.లు జి.రామకృష్ణ, ఏ.వి.యల్.ప్రసన్న కుమారు, ఏ.సి.పి.లు దుర్గారావు, రామచంద్ర రావు, ఇనస్పెక్టర్లు గురు ప్రకాష్, ఉమా మహేశ్వర రావు, కొండలరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కాలువలో పడిన వ్యక్తిని కాపాడిన ఫైర్ సిబ్బంది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు అవనిగడ్డ ప్రధాన వంట కాలవలో పడిపోయిన సలీమ్ను ఫైర్ సిబ్బంది రక్షించారు. సయ్యద్ సలీం గురువారం పని నిమిత్తం అవనిగడ్డ రాగా వంతెన సెంటర్లో గల ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద విశ్రాంతి తీసుకుంటూ ప్రమాదవశాత్తు పంట కాలవలో పడిపోయాడు.సమాచారం అందుకున్న ఫైర్ స్టేషన్ అధికారి పి ఎస్ వివి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది అప్రమత్తమై హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పడిపోయిన ప్రాంతానికి రెండు వందల మీటర్ల దూరంలో లైఫ్ జాకెట్ తాళ్లు సహకారంతో సురక్షిత ప్రాంతానికి చేరుతారు సయ్యద్ బతుకు జీవుడా అంటూ ఊపిరి పీల్చుకున్నాడు ఈ సంఘటనతో ఫైర్ సిబ్బందిని పలువురు అభినందనలతో ముంచెత్తారు.

## నేడే ఆత్మీయ అభినందన సభ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా చిలకలపూడి పాపారావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆత్మీయ అభినందన సభకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. స్థానిక ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం సాయంత్రం జరిగే సభకు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షత వహిస్తారని ఆహ్వాన కమిటీ నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ ఆత్మీయ అభినందన సభకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ఎమ్మెల్యేలు, రాష్ట్ర కూటమి నేతలు తో పాటు పెద్ద ఎత్తున అభిమానులు తరలి రానున్నారని చెప్పారు. సాయంత్రం మూడు గంటలకు బాపట్ల జిల్లా రేపల్లె ఇసుక పల్లి నుండి భారీ ర్యాలీగా వస్తున్నారని, ఈ ర్యాలీలో కూటమి నేతలు చిలకలపూడి అభిమానులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అమ్మ భగవాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆలయ నిర్మాణానికి కృష్ణమోహన్ దంపతులు భూమి పూజ చేశారు. అవనిగడ్డ రెండవ వార్డ్ లోనే విజయ్ కృష్ణ గ్యాస్ ఎంటర్ప్రైజెస్ సమీపంలో గురువారం ఉదయం ఆలయ నిర్మాణానికి వేద మంత్రోచ్చార్ల నడుమ భూమి పూజ చేసి చిన్నారితో శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు ఆలయ నిర్మాణ నిమిత్తం భూమిని కొనుగోలు చేయగా సేవకుల సహకారంతో కలికి భగవాన్ పిలుపుమేరకు ఆలయ పనులను ప్రారంభించినట్లు చెప్పారు త్వరితగతిన ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు సంకల్పించామని భగవాన్ సేవకులు తెలిపారు.

## నేటి నుండి గ్రామసభలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండలంలో నేటి నుండి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ కే నాగ మల్లేశ్వర రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు పులిగడ్డ లో 11వ తేదీ బుధవారం పాత ఎడ్లంక సచివాలయంలో 13వ తేదీ శుక్రవారం అశ్వరావు పాలెం సచివాలయంలో 17వ తేదీ మంగళవారం మోదుమూడి సచివాలయం 18వ తేదీ బుధవారం దక్షిణ చిరువోల్ లంక 19వ తేదీ గురువారం అవనిగడ్డలోని నాలుగు సచివాలయాల్లో 21వ తేదీ శనివారం వేకనూరు సచివాలయంలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## రేపే రక్తదాన శిబిరం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ సబ్ బ్రాంచ్, అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ చైర్మన్ గుడివాక శేషుబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానం చేయదలచిన వారు ముందుగా తమ పేర్లను నమోదు చేయించు కోవాలన్నారు, వివరాలకు ఫోన్ నెంబర్లు 9030544949,9949369521 సంప్రదించాలి అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు యూత్ రెడ్ క్రాస్ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## 6 నుండి జనవరి 8 వరకు రెవిన్యూ సదస్సులు



**వత్సవాయి,డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రెవిన్యూ కార్యాలయం నందు మండల తహసీల్దార్ ఎస్ నరసింహారావు పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారముగా ఈనెల ఆరవ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఎస్ నరసింహారావు తెలిపారు. మండలంలోని గ్రామ ప్రజలందరూ తమ భూములకు సంబంధించిన భూ సమస్యలు గానీ, ఏ ఇతర సమస్యలైనా గ్రామసభలకు హాజరై రాతపూర్వకముగా అర్జీల ద్వారా దాఖలు చేయవచ్చునన్నారు. అర్జీలు ఉచితముగా ఆన్లైన్ చేయబడుతాయన్నారు. ఈ గ్రామ సభలకు తహసీల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, మండల స్థాయిలో స్పెషల్ ఆఫీసర్ యు.శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు.

కావున మండలంలోని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా ఆయన కోరారు. కాగా ఈ రెవెన్యూ సదస్సులు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామాల్లో జరుగుతాయని అన్నారు. ఈనెల 6వ తేదీన గోపినేనిపాలెం 9న కన్నెవీడు , కాకరవాయి , 11న ఇందుగపల్లి రామచంద్రపురం ,12న వేములనర్వ , 13న కంభంపాడు ,16న భీమవరం , 17న మక్కపేట , 18న వత్సవాయి , 19న మంగొల్లు, 20న దబ్బాకుపల్లి, 21న పోలంపల్లి,పెంటేల వారి గూడెం , 23న చిట్టేల,24 న మాచినేనిపాలెం , 26న తాళ్ళూరు , 27న లింగాల , 28న ఆళ్ళూరుపాడు , 30న వేమవరం , 31న దేచుపాలెం, జనవరి 1న, హాసనబాద , 2న చిన్నమోదుగుపల్లి 3న పెదమోదుగుపల్లి , 4న వీరభద్రునిపాలెం, 6నరెబ్బవరం,7న గంగవెల్లి 8న పోచవరం గ్రామాల్లో ఈ రెవిన్యూ సదస్సులు జరుగుతాయని తహసీల్దార్ తెలిపారు.

# ఆక్వా రైతులు సాధికారత కై వాటర్‌బేస్ ఆధ్వర్యంలో ఆక్వామీట్స్



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆక్వా రైతులలో అవగాహనను పెంపొందించడానికి, సుస్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి వాటర్‌బేస్ దేశవ్యాప్తంగా ఆక్వామీట్స్ నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి దుర్గాప్రసాద్ చెప్పారు. గుడివాడలో నిర్వహించిన ఆక్వామీట్ లో ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆక్వా కల్చర్ రంగం, ముఖ్యంగా రొయ్యల పెంపకం ఇటీవలి సంవత్సరాలలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించిందన్నారు. వీటన్నింటికి ఆధారమైన, పర్యావరణం, వనరులు సమాజం పట్ల ఆక్వా రైతులు శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొవటానికి, వాటర్‌బేస్ ఆక్వామీట్స్ అనేవి రొయ్యల రైతులకు మంచి యాజమాన్య పద్ధతులు, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినవన్నారు. ఈ కార్యక్రమాలు రైతులకు రొయ్యల వ్యాధి నివారణ చర్యలు పాటించి దిగుబడిని పెంచడం, పర్యావరణాన్ని కాపాడుతూ, ఆక్వాకల్చర్ పెరుగుదల, సుస్థిరత్వం మధ్య సమతుల్యతను పెంపొందించే పద్ధతులను వివరిస్తున్నాయన్నారు. ఆక్వామీట్స్‌లలో రైతులు వారి ఆలోచనలను పంచుకోవడమే కాకుండా, నిపుణుల నుండి కూడా సలహాలను పొందవచ్చునని, రొయ్యల పెంపకంలో సరికొత్త సాంకేతిక పద్ధతులు తెలుసుకోవచ్చునన్నారు. ఆక్వామీట్ లలో సుస్థిరత, సరైన యాజమాన్య పద్ధతులు అనేవి ప్రధాన అంశాలుగా ఉన్నాయని, ఆరోగ్యకరమైన రొయ్యల పెరుగుదల అనేది చెరువును సరైన రీతిలో సిద్ధం చేయడంపై ఆధారపడి ఉంటుందనీ, ఆక్వామీట్స్ చెరువు తయారి, నీటి నాణ్యతను కాపాడటం, ఉపయోగకరమైన బ్యాక్టీరియా పెంపొందించడం వంటి మెరుగైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా సుస్థిరమైన ఆక్వాకల్చర్‌కు పునాది వేస్తుందని చెప్పారు.

# పత్తి రైతులు సీసీఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి







**కంచికచర్ల డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని సౌమ్య సూచించారు. గతంలో నందిగామ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నుండి పత్తిని రైతులు గుంటూరుకు తీసుకెళ్లాలని రైతులకు చెప్పడం సమంజసం కాదన్నారు. జిల్లా సమీక్ష సమావేశం కూడా ఈ విషయాన్ని కలక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఇది రైతు ప్రభుత్వం అని అధికారులు బాధ్యతతో వ్యవహరించి రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పత్తికి క్వింటాల్‌కు రూ.7,521 ప్రభుత్వం ధర ప్రకటించిందని, రైతులు తమ పత్తిని తేమ శాతం తక్కువగా ఉండేలా ఆరబెట్టి, చెత్తాచెదారం లేకుండా శుద్ధి చేసి కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ముందుగా సౌమ్య రైతులతో మాట్లాడి ధర, విక్రయ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. యార్డులో ప్రవేశం మొదలు తేమ శాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రతో కూడిన ఆధార్ అనుసంధానం, ఓటీపీ విధానాన్ని కంప్యూటర్‌లో ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి రైతులకు ఎన్ని రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమఅవుతాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల్లోని గ్రామాల రైతులు, కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు



**ఆర్డీవో బాలకృష్ణ**

**నందిగామ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామ పరిధి లోని భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా నందిగామ డివిజన్ పరిధి లోని ప్రతి రెవెన్యూ గ్రామములో ప్రభుత్వ ఆదేశముల మేరకు ఆరో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడును. ప్రతి రెవెన్యూ గ్రామములో ఒక రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు తహశీల్దారు, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయరు, ఇతర సిబ్బంది రెవెన్యూ రికార్డులతో సహా హాజరై ప్రజల నుండి వారి సమస్యల పరిష్కారముల కొరకు దరఖాస్తులు తీసుకొందురు. సదరు దరఖాస్తులు 45 రోజుల లోగా పరిష్కరించుట తగు చర్యలు తీసుకొనబడును. ఈ సదస్సుకు రెవెన్యూ సిబ్బందితో పాటు ఎండోమెంటు, రిజిష్ట్రేషన్, అటవీ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సదస్సుల పర్యవేక్షణకు, సమన్వయము కొరకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టరు, యన్.టి.ఆర్. జిల్లా వారు నియమించి యున్నారు. కావున రైతులు, ప్రజలందరూ వారి భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నచో సదరు రెవెన్యూ సదస్సులకు హాజరై తగు సమస్యల పరిష్కారము కొరకు దరఖాస్తులను అందజేయవలసినదిగా కోరారు. సదరు దరఖాస్తులను నిభందనలకు అనుగుణముగా పరిశీలించి భూ సమస్యలకు పరిష్కారము చూపించవలసినదిగా రెవెన్యూ సిబ్బందికి తగు ఆదేశములు జారీచేయడ మైనది. సదస్సుల యందు తీసుకొన్న దరఖాస్తులకు రశీదు ఇవ్వబడును. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ఇండ్ల స్థలములు తదితర అన్ని రకములకు ఈ సదస్సుల యందు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటారు. రెవెన్యూ సదస్సు నిర్వహించు రోజున ప్రజలు ధృవీకరణ ప్రత్రముల కొరకు ఉచితముగా దరఖాస్తు చేసుకొనవచ్చును. కావున రైతులు, ప్రజలు అందరు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొనవలసినదిగా కోరారు.



## విద్యార్థులకు మానవతా ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డుల ప్రధానం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మానవత సేవాసంస్థ సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతిభ అవార్డుల ఫంక్షన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం విధితమైన విషయం. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పలు అంశాల మీద అవగాహన ప్రోత్సాహకరం అందించడమే లక్ష్యం అన్నారు. దీనిలో భాగంగా మూడవ రోజు మోటివేషనల్ స్పీకర్ అయిన అజీమ్, మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యుల సమక్షంలో విద్యార్థులకు" కెరీర్ గైడెన్స్ " ప్రతిభా పురస్కారాలు కార్యక్రమాన్ని జైహింద్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. టైం యొక్క ప్రాముఖ్యతను, మొబైల్ వాడకం వలన కలిగే నష్టాలను, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసము, కెరీర్ మీద చక్కటి ఉదాహరణలతో పిల్లలకు అవగాహన కల్పించారు. గత సంవత్సరం 8,9,10 తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మానవత విద్యాకిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అజీమ్ మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు, స్టార్ విద్యా సంస్థల డైరెక్టర్ అయ్యప్ప స్వామి, ముదిగొండ శాస్త్రి, స్టార్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆదిత్య, జైహింద్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర్య నారాయణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఫర్ బ్యూటిఫుల్ బిగినింగ్స్' ప్రచారాన్ని ప్రారంభించిన తనైరా




**విజయవాడ మేజర్ న్యూస్ :** టాటా ఉత్పత్తి తనైరా తాజా ప్రచారం, 'ఫర్ బ్యూటిఫుల్ బిగినింగ్స్'తో ఒడిసిపడుతుంది. ఇతరులతో పాటు మృణాల్ ఠాకూర్‌ను కలిగి ఉన్న ఈ ప్రచారం, అనేకమైన జ్ఞాపకాల ప్రతిధ్వనులతో పాటుగా తన చిన్ననాటి ఇంటి గడపదాటిన వధువు కథను చెబుతుంది. అంతులేని అవకాశాలతో నిండిన తన కొత్త జీవితపు వాగ్దానాన్ని స్వీకరించింది. ఈ అనుభవం, భారతదేశం యొక్క విభిన్న సాంస్కృతిక ప్రకృతి దృశ్యాలలో భాగస్వామ్యం చేయబడింది. ఈ ప్రచారం ద్వారా, ప్రాంతం, సంప్రదాయంతో సంబంధం లేకుండా వధువులను ఏకం చేసే లోతైన భావోద్వేగాలకు తనైరా నివాళులు అర్పించింది. అదే సమయంలో వారి ప్రయాణాలను నిర్వచించే ప్రత్యేక సూక్ష్మ నైపుణ్యాలను వెల్లడిస్తుంది.

## మట్టి ఖర్చులకు గోపు సత్యనారాయణ వితరణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పి.ఎ.సి.ఎస్. కానూరు సంఘ సభ్యులైన గణపాబత్తుల ఇందిరామణి ఇటీవల అకాల మరణం చెందారు. వారి అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబానికి సంఘం ద్వారా కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ రూ.10,000లు మట్టి ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కూటమి నాయకులు దివి మహేష్, పిఏసీఎస్ సెక్రెటరీ అడపా శ్రీనివాసరావు, గణపాబత్తుల సుబ్బారాయన్, గణపాబత్తుల కనకయ్య, గణపాబత్తుల నాగ పాములు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ అల్లా ఉద్దీన్ అనారోగ్యంతో మృతి



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ రైల్వే పార్శిల్ ఆఫీస్ మర్చెంట్స్, ఫార్వర్డింగ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ అల్లాఉద్దీన్ (75) గురువారం ఉదయం పెజ్జోనిపేటలోని తన స్వగృహంలో గుండె పోటుతో మృతి చెందారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. పెజ్జోనిపేటలోని 'మస్జిద్-ఎ-దారుస్సలామ్' ముతవల్లిగా ఉన్న ఆయన గతంలో రాష్ట్ర పీసీసీ మైనార్టీ ఛైర్మన్‌గా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపాన్ని తెలియజేశారు. వైఎస్సార్‌పీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జీ, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, కార్పొరేటర్లు బలసాని మణెమ్మ, పుణ్యశీల, టీడీపీ నాయకుడు ఎంఎస్.బేగ్ తదితరులు అల్లాఉద్దీన్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నేటినుండి పెదపారుపూడిలో రెవెన్యూ సదస్సులు

**పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలంలో ఈనెల 6వ తేదీ నుండి జనవరి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రంగారావు తెలిపారు. ఈ సదస్సులకు సంబంధించి మండల, గ్రామస్థాయి రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు తప్పనిసరిగా పాల్గొనాలని, సదస్సులకు ముందుగానే ఆయా గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సదస్సులకు అధికారులు ఎవరైనా గైరు హాజరైనట్లయితే వారిపై చర్యల కోసం పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈనెల 6వ తేదీన భూషణగుళ్ళ, 9న మహేశ్వరపురం, 10న చినపారుపూడి, 11న అప్పికట్ల, 12న జువ్వనపూడి, 13న పాములపాడు, 16న సోమవరప్పాడు, 18న యలమర్రు, 20న మోపర్రు, 23న వింజరంపాడు, 26న పెదపారుపూడి, 28న ఈదులమద్దాలి, 30న వానపాముల, జనవరి 2వ తేదీన జమీదింటకుర్రు, 4న కొర్నిపాడు, 6న రావులపాడు, 8న వెంట్రప్రగడ, 9వ తేదీన గురివిందగుంట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తహసిల్దార్ రంగారావు తెలిపారు.



## జి.కొండూరులో వేగవంతంగా టీడీపీ సభ్యత్వ నమోదు

### టీడీపీ మండల శాఖ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య)

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పిలుపు మేరకు జి.కొండూరులో శరవేగంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సభ్యత్వ నమోదు/ పునరుద్ధరణ కార్యక్రమం జరుగుతోంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమంలో జి.కొండూరు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురువారం పాల్గొన్నారు. మండల టీడీపీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), టీడీపీ నాయకులు బడుగు రమేష్, బేతపూడి చిననరసయ్య, చందా చిననాగయ్య, మాజీ ఏ.ఎం.సి డైరెక్టర్ బేతపూడి నిర్మల, 4వ వార్డు మెంబర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. వారు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సభ్యత్వ నమోదు చేశారు, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు వివరించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శివరాం



**పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్:** తోట్లవల్లూరు మండలం పెనమలూరులోని ఎన్‌విఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన నందేటి ఆంజనేయులు కుమారుని వివాహ వేడుకలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు అయిన పవన్ కుమార్ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శివరాం తో పాటు పార్టీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడిలో నరేష్



**పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్:** తోట్లవల్లూరు గ్రామంలో గల శివాలయంలో గురువారం జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో భాగంగా అయన అయ్యప్పలకు నమస్కరించి ఆశీర్వాదం అందుకున్నారు. అయ్యప్ప దీక్షా యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నరేష్



**పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం వేల్పూరు గ్రామ జనసేన నాయకులు రత్నం కోటేశ్వరావు కుమారుడు రత్నం నాగరాజు వివాహ రిసెప్షన్లో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నరేష్ తో పాటు పమిడిముక్కల మండల అధ్యక్షులు సనక కిరణ్, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధరరావు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# శ్రీ సుబ్రహ్మణ్య షష్టి కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

### డిప్యూటీ కమీషనర్ డీఎస్ఆర్‌వీ ప్రసాద్





**మోపిదేవి మేజర్ న్యూస్ :** శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి షష్టి కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలి పారు. ఆలయ కార్యాలయంలో ఈ సందర్భంగా శ్రీరామ వరప్రసాద రావు మాట్లాడుతూ, డిసెంబర్ 6వ తేదీ శుక్రవారం నుంచి 8వ తేదీ ఆదివారం వరకు షష్టి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. షష్టి కళ్యాణ మహోత్సవాలలో మొదటి రోజైన ఆరవ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట, రాత్రి ఏడు గంటల నుంచి యాగశాల ప్రవేశము, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, రుత్విగ్వరణ అంకురారోపణ, వాస్తు పూజ, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రెండవ రోజు అయిన ఏడవ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి ప్రాతః కాలార్చనలు, గోపూజ, నిత్య హోమము, బలిహరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 11 గంటల నుంచి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు మయూర వాహనంపై శ్రీ స్వామివారి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. చివరి రోజైన ఎనిమిదవ తేదీ ఆదివారం ఉదయం ఆరు గంటలకు ప్రాత కాలార్చనలు, గోపూజ, నిత్య హోమము, బలిహరణ, పంచామృత స్థపన, వసంతోత్సవము, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా జరుగుతాయన్నారు. అదే రోజు 11 గంటలకు శేష వాహనంపై శ్రీ స్వామివారి గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి 7 గంటలకు ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీ స్వామివారి పుష్ప శయ్యాలంకృత పర్యంక సేవ నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమీషనర్ పేర్కొన్నారు. తొలుత ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించారు.

# 90% సబ్సిడీతో పశువులకు షెడ్లు నిర్మాణం



**కృత్తివెన్ను డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం మినీ గోకులం పేరుతో పశువులకు షెడ్లను ఏర్పాటు చేస్తుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య కోరారు. మండలంలోని ఎండపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగరం, యండపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పాడి రైతుల సంక్షేమం కోసం అందించిన మినీ గోకులం పథకం కింద రైతులు కన్నా ఆంజనేయులు, పిన్నెంటి సీతారామయ్య, పేటేటి లోకేష్ లు షెడ్లను నిర్మించుకున్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, బిజెపి నాయకులు దాసరి వెంకట శ్రీనివాస్ తదితరులు సందర్శించారు.

ఈ సందర్భంగా సదరు రైతులు మాట్లాడుతూ తమకు ఇంత మంచి మేలు చేసినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ఎమ్మె ల్యే కాగిత కృష్ణ ప్రసాద్, ఎంపీ బాలసౌరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఇటువంటి సంఘటనలు రుజువు చేస్తున్నాయని ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. రూ.1,85,000 నిర్మించే ఒక్కొక్క మినీ గోకులానికి ప్రభుత్వం నుండి 90 శాతం సబ్సిడీ అందించడం పట్ల రైతులు పోటీ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తుల పూర్ణ, పిన్నింటి గంగరాజు, జన్యావుల వెంకన్న, కొప్పర్తి శ్రీరామ్మూర్తి, పిన్నెంటి గాంధీ, స్థానికులు జన్యావుల పాము, చంద్రాల రామకృష్ణ, ధర్మారావు, కృష్ణారావు, చినవెంకటేశ్వరరావు, శ్రీను, పి.జె.శ్రీను.ఎమ్. వెంకటేశ్వరరావు, బిజెపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రెవిన్యూ సదస్సులు



**పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారముగా ఈనెల ఆరో తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు పమిడిముక్కల మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ కె.నవీన్ కుమార్ తెలిపారు. మండలంలోని గ్రామ ప్రజలందరూ తమ భూములకు సంబంధించిన భూ సమస్యలు గానీ, ఏ ఇతర సమస్యలైనా గ్రామసభలకు హాజరై రాతపూర్వకముగా అర్జీల ద్వారా దాఖలు చేయవచ్చు నన్నారు. అర్జీలు ఉచితముగా ఆన్లైన్ చేయబడుతాయన్నారు. ఈ గ్రామ సభలకు తహసీల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, మండల స్థాయిలో నోడల్ అధికారి అయిన జిల్లా ట్రైబల్ సంక్షేమ అధికారి ఎం.ఫణి ధూర్జటి హాజరవుతారని తెలిపారు. కావున మండలంలోని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా ఆయన కోరారు. కాగా ఈ రెవెన్యూ సదస్సులు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామాల్లో జరుగుతాయన్నారు. ఈనెల 6వ తేదీన మర్రివాడ, 9న గోపువానిపాలెం, 10న తాడంకి, 11న గురజాడ,12న మంటాడ, 13న హనుమంతపురం,16న వీరంకి, 17న అమీనపురం, 18న ఫత్తేలంక, 19న పైడికొండలపాలెం, 20న పమిడిముక్కల, గుర్రాలలంక, 21న వేల్పూరు, 23న ముళ్ళపూడి, 26న ఐనంపూడి, 27న కపిలేశ్వరపురం, 28న ఉదయం ఐనపూరు, సాయంత్రం కూడేరు, 30న లంకపల్లి, 31న చెన్నువారిపాలెం, జనవరి 2వ తేదీన శ్రీరంగపురం, 3వ తేదీన కృష్ణాపురం, 4వ మామిళ్ళపల్లి అగినపర్రు, 8వ తేదీన పెనుమత్స గ్రామాల్లో ఈ సదస్సులు జరుగుతాయన్నారు.



## నాగచైతన్య జ్ఞాపకార్థం దుప్పట్ల పంపిణీ

**నందిగామ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో తొర్లికొండ నాగచైతన్య జ్ఞాపకార్థం 9. వ వర్ధంతి సందర్భంగా 150 మంది నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని నందిగామ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. నాగచైతన్య తల్లిదండ్రులు వెంకట్రావు. వెంకట నరసమ్మ సౌజన్యంతో. దుప్పట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ మా అమ్మాయి 20 సంవత్సరాల వయసులో ఒక డాక్టర్ నిర్లక్ష్యానికి గర్భిణిగా మృతి చెందిందని అప్పటినుండి ఆమె పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల వల్ల పేద ప్రజలకు ఉపయోగ పడుతాయని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఏచూరి రాము,ఎనిమిదో వార్డు కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలత, గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు,బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, రాక్ స్టార్ సభ్యులు నకరికంటి నరేష్, కొప్పు సాయి, వడిల్లీ సతీష్.,నల్లాని రాఘవేంద్ర, మెల్లంపూడి వీరబాబు. మారం సత్యనారాయణ, షేక్ గని తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం, మేజర్ న్యూస్** : జిల్లాలో రెవెన్యూ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. భూ వివాదాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ గురువారం ఆర్డీవోలు తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓ లు, వీఆర్వోలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో రెవెన్యూ సదస్సులు, మెగా పేరెంట్స్ డే కార్యక్రమాల నిర్వహణపై మార్గ నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో భూ సమస్యలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వచ్చే అవకాశం ఉన్నందున హెల్ప్ డెస్క్ మాదిరిగా అర్జీల స్వీకరణకు తగిన ఏర్పాట్లు చేయాలని, ఫిజికల్గా రసీదు ఇవ్వాలన్నారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహించుటకు ఎంఈఓలు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు కలిసి ప్లాన్ చేయాలన్నారు. సింగిల్ టీచర్స్ పాఠశాలలకు తగిన సహకారం అందించాలన్నారు. ప్రతి విద్యార్థికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్ అందించాలన్నారు. తల్లిదండ్రులకు వారి పిల్లల చదువు పరిస్థితి వివరించాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన బ్యాక్ డ్రాప్ మాత్రమే వినియోగించాలని, ఎవరి ఫొటోస్ ఉండరాదని సూచించారు, ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, కార్యక్రమం సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఆ గ్రామం యొక్క మ్యాప్ డిస్ప్లే చేయాలని, నిర్దేశిత ఫారాలలో రోజువారి నివేదికలు సమర్పించాలన్నారు. డీఆర్వో కె.చంద్రశేఖర రావు వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణపై మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు నిర్వహణ సంబంధిత ప్రొఫార్మాలు అన్నీ సిద్ధం చేసుకోవాలన్నారు. రెండు రోజుల ముందుగానే గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా, లోకల్ మీడియాలో ప్రచారం నిర్వహించాలన్నారు. ఆ గ్రామానికి సంబంధించి ఎన్ని అర్జీలు వస్తాయో తగిన సంఖ్యలో దరఖాస్తులు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సర్వీసెస్ లేదా గ్రీవెన్స్ పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణ సందర్భంగా గ్రామ సభ వద్ద గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది కౌంటర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రీవెన్స్ పిజిఆర్ఎస్ పోర్టల్ లో రెవెన్యూ సదస్సుల మెనూలో నమోదు చేయాలన్నారు. గ్రామసభల వద్ద తాగునీరు, టెంట్స్ వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీఆర్వోలను ఎడ్యుకేట్ చేయాలన్నారు. వాటర్ టాక్స్ డిమాండ్ రిజిస్టర్, లేటెస్ట్ అడంగల్, కూడా సంబంధిత రికార్డులు సిద్ధంగా ఉంచాలన్నారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ముగిసినప్పటికీ ఇందులో వచ్చిన అర్జీలు పరిష్కారం అయ్యేదాకా ఫాలో అప్ చేయాలన్నారు. ట్రూ స్పిరిట్ తో కార్యక్రమాలు జరిగేలా నిర్వహించాలన్నారు. జిల్లాలో 497 పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. పెద్ద పంచాయతీలలో రెండవ రోజు కూడా నిర్వహించవచ్చు అన్నారు. సదస్సులలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, తొలిరోజు వారిచే ప్రారంభింప చేయాలని, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గుడివాడ డివిజన్ గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభిస్తారని డిఆర్ఓ తెలిపారు.రెవెన్యూ సదస్సుల గురించి లోకల్ మీడియాలో వైడ్ పబ్లిసిటీ ఇవ్వడంతో పాటు పరిష్కరించిన వాటికి సంబంధించిన విజయ గాథలు మీడియాకు పంపాలన్నారు. అందుకు సంబంధించిన రోజువారి ప్రెస్ క్లిప్పింగ్స్, సదస్సులు నిర్వహణ ఫోటోలు పీజిఆర్ఎస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. రెగ్యులర్గా సచివాలయాల ద్వారా అందించే పౌర సేవలకు నిర్దేశించిన రుసుము ఉంటుందని, కానీ రెవెన్యూ సదస్సులలో ఈ రుసుమునకు మినహాయింపు ఇచ్చారని, ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా సేవలందించాలన్నారు.

## ఉపాధ్యాయుని కుటుంబానికి న్యాయం చేయాలి



**ఏ కొండూరు, డిసెంబర్ 5. మేజర్ న్యూస్:** విద్యార్థుల చేతిలో మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం వద్ద గురువారం యు టి ఎఫ్, ఎస్ టి యు,డి పి ఆర్ టి యు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాయచోటిలో కొత్తపల్లి గ్రామ ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్న అజీజ్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలలో విద్యార్థులు గొడవ పడుతుంటే విడతీయటానికి వెళ్ళగా విద్యార్థులు ఉపాధ్యాయుడిని తీవ్రంగా గాయపరచడంతో మృతి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వం బాధ్యత వహించి విద్యార్థుల పట్ల క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ 2 కేశవరావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరుచూరికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కల్పన, ఎమ్మెల్యే సోదరులు



**పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం హనుమంతపురం గ్రామంలో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పరుచూరి వెంకటేశ్వరరావు పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు ఉప్పులేటి కల్పన పాల్గొన్నారు. అలాగే శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా స్థానికంగా లేకపోవడంతో ఆయన తరపున సోదరులు చాణిక్య, చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరుచూరి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రావెళ్ల ట్రస్ట్ నగదు అందచేత

**చల్లపల్లి మేజర్ న్యూస్:** జాతీయస్థాయి స్కేట్ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు రావెళ్ల కృష్ణ సేవాసమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.10వేల ప్రోత్సాహక సహాయాన్ని అందచేశారు. చల్లపల్లిలోని వివిధ ప్రవేటు విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న సుబ్బు తైక్వాండో అకాడమీ విద్యార్థులు 15 మంది హరియానాలో మూడు రోజులపాటు జరిగే జాతీయస్థాయి స్కేట్ పోటీలకు ఎంపికయ్యారు. శ్రీచైతన్య విద్యార్థులకు రవాణా, ఇతర ఖర్చుల కోసం రావెళ్ల కృష్ణ సేవాసమితి ద్వారా ప్రోత్సాహక నగదును.. సేవాసమితి అధ్యక్షులు నిడమానూరి దిలీప్ కుమార్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ నబీఘోరి, టీడీపీ నేతలు తాతా ప్రదీప్, మేడికొండ రవిబాబు, కోచ్ సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శాఖల అధికారులతో, రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో సమీక్ష



**నందిగామ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవిన్యూ, ఎండోమెంట్, ఫారెస్ట్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెవిన్యూ సదస్సులు నిర్వహించబడుతాయి అని ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను 45 రోజుల లోగ పరిష్కారించుటకు తగు చర్యలు తీసుకొనబడును అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు కోట వీరబాబు, గోపాల్, కిరణ్, నందిగామ తహసీల్దార్ సురేష్,రెవిన్యూ, ఎండోమెంట్, ఫారెస్ట్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.



## బీజేపీ మండల స్థాయి సమావేశాలు

**పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సమావేశము పామర్రు మండల అధ్యక్షులు యార్లగడ్డ రమేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పామర్రు నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పంతం వెంకట గజేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదు పామర్రు మండలంలో చాలా ఎక్కువ సంఖ్యలో జరిగాయని, బిజెపి పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా మరి కొన్ని రోజుల్లో నూతన మండల స్థాయి అధ్యక్షులు నియామకాలు కూడా జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పామర్రు మండల ప్రధాన కార్యదర్శి ముదునూరు శివకృష్ణ, ఉరిమి శ్రీకాంత్, ముదునూరు కమల కుమారి, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణపై అవగాహన సదస్సు



**మోపిదేవి మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం సమూహిక ఎలుకల నివారణ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలపరిధి లోని మెరకనపల్లి లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కే వి కే సమన్వయ కర్త డా. సుధా రాణి మాట్లాడుతూ ఎలుకలు అన్ని పంటలలో నష్టాన్ని కలుగచేస్తున్నాయని వీటి నివారణకు సామూహిక చర్యలు చేపట్టాలని తెలిపారు. బ్రమోడయాలోన్ విషపు ఎరను తయారు చేసుకుని పొలంలో పెట్టుకోవాలని రైతులకు వివరించారు. మినుము లో ట్రైకోడెర్మ వంటి జీవ శిలీంద్ర నాశిని తో విత్తన శుద్ధి చేసుకుని, కాండం గజ్జి తెగులు ఉధృతి తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం బ్రమోడయాలోన్ విషపు ఎర తయారి విధానాన్ని, పాటించాల్సిన మెళకువలను నైపుణ్యత ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, సస్యపోషణ శాస్త్రవేత్త డా. వెంకటలక్ష్మి, విస్తరణ శాస్త్రవేత్త డా.నవీన్, సహకార సంఘ ఇన్చార్జి లీల, రైతులు పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి పాఠశాలకు ప్రత్యేక జ్యూరీ అవార్డు ప్రధానం




**బంటుమిల్లి మేజర్ న్యూస్:** అత్యంత వెనుకబడిన మారుమూల గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధిని ప్రోత్సహిస్తూ వేలాది మంది విద్యార్థులను భారతదేశం యొక్క బావి పౌరులుగా తయారుచేయడంలో చేసిన అవిరాళ కృషిని గుర్తించి ప్రశంసిస్తూ హైదరాబాదుకు చెందిన బ్రెయిన్ ఫీడ్ సంస్థల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ప్రత్యేక జ్యూరీ అవార్డుకు కొ మ్మారెడ్డి స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ను ఎంపిక చేశారు గురువారం సాయంత్రం హైదరాబాదు మాదాపూర్లోని హైటెక్స్లో జరిగిన అవార్డ్స్ ప్రధాన కార్యక్రమంలో కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యంగ్ డైరెక్టర్ కొమ్మరెడ్డి చైతన్య అందుకున్నారు. అంతేకాకుండా అత్యంత విద్య ప్రమాణాలు అత్యంత మౌలిక వసతులు అత్యుత్తమ విద్య సాంస్కృతిక కార్యక్రమాలు అనే మూడు విభాగాలలో, ఈటి టెక్ బ్లేజర్ అవార్డు కూడా ప్రధానం చేశారు.

## సుందరీకరణ పనులకు శంకుస్థాపన



**కంచికచర్ల డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద చేపట్టనున్న సుందరీకరణ పనులకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య గురువా రం శంఖుస్థాపన చేశారు. గత ప్రభుత్వం పారిశుధ్యం నిర్వహణ లో విఫల మైందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యే క దృష్టి సారించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు కోగంటి బాబు, సర్పంచ్ వేల్పుల సునీత,కుటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గన్నవరం ఎయిర్‌పోర్టులో బుల్లెట్లు కలకలం



గన్నవరం, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ : గన్నవరం విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్లు కలకలం రేపాయి. కేఎల్ యూనివర్సిటీ నుంచి ఢిల్లీకి వెళ్లేందుకు విమానాశ్రయానికి చేరుకున్న ఆర్య అనే విద్యార్థి బ్యాగ్‌లో పోలీసులు రెండు బుల్లెట్లను గుర్తించారు. యువకుడిది హర్యానాలోని పానిపట్టుగా గన్నవరం సీఐ బి.వి.శివప్రసాద్ తెలిపారు. తన తండ్రికి అనుమతులు ఉన్న రివాల్వర్లోని బుల్లెట్లుగా చెబుతున్నాడని వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## నేడు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పర్యటన



బంటుమిల్లి మేజర్ న్యూస్: పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నేడు( శుక్రవారం) పర్యటన వివరాలు ఉదయం 09:00 గంటలకు బంటుమిల్లి, లక్ష్మీపురం సెంటర్లో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తారు. ఉదయం 10:00 గంటలకు పెడన మండలం జింజేరు గ్రామంలో రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమాలకు మహాకూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

## ఘనంగా కృష్ణాజిల్లా జంప్ రోప్ జట్ల ఎంపికలు



గన్నవరం, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని గన్నవరం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం ఉదయం కృష్ణాజిల్లా జంప్ రోప్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా జట్ల ఎంపికలను నిర్వహించినట్లు జంప్ రోప్ సంఘం అధ్యక్షులు నాగ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నాగప్రసాద్ మాట్లాడుతూ తాడాట ఆడటం వలన విద్యార్థులకు ఎన్నో రకాలైన ఉపయోగాలు ఉన్నాయని, శారీరకంగా అందరూ మానసికంగా బలంగా గాను ఉంటారని అన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 14, 15 తేదీలలో అన్నమయ్య జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, కృష్ణ ప్రియా, మీరా సాహెబ్, గీత, విజయ్ కుమార్ గోగులమూడి, శ్రీలత, కవిత, రత్న శేఖర్, హనీష్ పాల్గొన్నారు.

## పమిడిముక్కల సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు

పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ : పమిడిముక్కల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కపిలేశ్వరపురం, హనుమంతపురం, ముళ్ళపూడి, ఐనంపూడి, వేల్పూరు, హనుమంతపురం, అగినిపర్రు, మామిళ్లపల్లి, బొడ్డువాని గూడెం, తెల్లాకులపాలెం, దేశన్నపాలెం, ముసలినాయకుని పాలెం, మగ్గాలమాలపల్లి, పోతురాజు మాలపల్లి, పమిడిముక్కల, వీరంకి లాకు, వీరంకి, అమీనపురం, మేడూరు, ముదిరాజుపాలెం తదితర గ్రామాల్లో ఈనెల 6వ తేదీ శుక్రవారం విద్యుత్ లైన్ ల మరమ్మతు కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏఇ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి సా.3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, కావున వినియోగదారులు గమనించి తమకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## విద్యార్థులకు జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రాం



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏ అండ్ టి (అకౌంటింగ్ అండ్ టాక్సేషన్) విద్యార్థులు ఎస్ టి ఓ కార్యాలయంలో ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను కృష్ణాజిల్లా ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి పి.సాల్మన్ రాజు గురువారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు సంబంధించిన సూచనలు సలహాలు అందించారు. ఎస్ టి ఓ రెడ్డి, కళాశాల అధ్యాపకులు దుద్దు కృష్ణారావు, అన్నపురెడ్డి శ్రీనివాసరావు, సింగం దిలీప్ కుమార్,రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు కృపావతికి ఘన సన్మానం



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయురాలు చిరివెళ్ల కృపావతి నీ గురువారం పలువురు కొండపల్లి లో ఆమెను ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. ఉపాధ్యాయురాలు అయినటువంటి కృపావతి గత నెల 30 వ తేదీన దుబాయిలో స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సమాజంలో మంచిగా ప్రతి వ్యక్తి జీవించటం ఎలా ?అలాగే సమస్యలు నుండి బయటపడటం ఎలా అనే అంశంపై ఆమె సుదీర్ఘ మైన చర్చలో విలువైన విషయాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు కృపావతికి ఇంటర్నేషనల్ గురు గౌరవ్ విశిష్ట పురస్కార్ అవార్డుతో ఆమెను ఘనంగా దుబాయిలో సన్మానించారు. కృపావతి 28 ఏళ్ల పాటు విద్య, సామాజిక,సాంస్కృతిక పలు సేవా కార్యక్రమాల లో చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని వారు ఆమెను ఘనంగా సత్కరించారు. కొండపల్లిలో తన స్వగృహంలో కలసి మానవ హక్కుల జాతీయ అధ్యక్షులు బొడ్డపాటి దాసు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బట్టపర్తి రాజు,రిటైర్డ్ తెలుగు పండిట్ లిల్లీ మ్మ సంది పాము, చెరుకు సౌజన్య ఘనంగా సన్మానించారు. ఆమెకు భారతరత్న మదర్ తెరిసా జ్ఞాపకం కూడా అందజేశారు.

సన్మాన గ్రహీత కృపావతి ప్రస్తుతం రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. తనకు ఇంటర్నేషనల్ అవార్డు రావడం మరింత బాధ్యత పెంచిందని ఆమె పేర్కొన్నారు.సమాజానికి సన్మాన గ్రహీత ఉపాధ్యాయురాలు కృపావ తి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని భగవంతుడు ఆమెకు మంచి ఆయుష్ ను భవిష్యత్తును కల్పించాలని వారు కోరారు.

# పేదలకు ఇళ్లస్థలలు ఇవ్వాలి

### రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి



గన్నవరం, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ : పేదలకు స్థలాలు ఇవ్వాలని అని రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గన్నవరం పంచాయితీ కార్యదర్శి చిన్న కేశవరావు కు ఇళ్ల స్థలాల అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ గత ఎన్నికలలో సి యం చంద్రబాబు నాయుడు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2సెంట్లు ఇస్తానని హామీ ఇచ్చారని సియం ఇచ్చిన వాగ్దానం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 1.50 సెంట్లు ఇచ్చిన నివాసాన్ని అనుకులంగాలేని ప్రాంతాలలో ఇచ్చారని, విమర్శించారు. పేదలకు ఇచ్చే ఇళ్లస్థలు ప్రజలకు నివాసానికి అనుకూలంగా ఉండే ప్రాంతాలు ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం గన్నవరం మండల కార్యదర్శి కట్టవరపు విజయరావు మాట్లాడుతూ ఇల్లు నిర్మానికి 5 లక్షలు ఇచ్చి సిమెంట్ ఇసుక, ఇటుక, ఐరన్, కంకరు ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. అలాగే మౌలిక సదుపాయాలు రోడ్లు విద్యుత్తు తాగునీరు డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నూతక్కి మోహన్ రావు, కె శేషగిరి రావు, కె వెంకటేశ్వరవు, పి శంకర్రావు, రామినేని పద్మప్రియ, నిడమర్తి నాగమణి, బండారు జ్యోతి, సింగన్నపల్లి విజయలక్ష్మి, పెద్దపాటి లక్ష్మీ, అసాభేగం, ముక్తర్ బేగం, జ్యోతి, తావిడిశెట్టి సుజాత, మహాకాళి మణి కొలకలూరి వెంకటేశ్వరవు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.ఎం.ల వద్ద డబ్బులు దొంగిలించిన కేసులలో నిందితుడు అరెస్ట్

### సుమారు 02 లక్షల రూపాయల నగదు, 78 ఏటీఎం కార్డు స్వాధీనం



కృష్ణలంక, డిసెంబర్ 5, మేజర్ న్యూస్: ఎన్.టి.ఆర్ జిల్లా లో జరుగుతున్న దొంగతనాలు, వివిధ నేరాలను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు దక్షిణ ఏ.సి.పి. యు.బంగారు రాజు పర్యవేక్షణ లో కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎస్.ఎస్.వి.నాగరాజు ఆధ్వర్యంలో క్రైమ్ ఎస్.ఐ. ఏ.సూర్యనారాయణ వారి సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనాలు, వివిధ నేరాల సంఘటనా స్థలాలను పరిశీలించి అక్కడ సేకరించిన సాంకేతిక ఆధారాలను ఆధారంగా చేసుకుని అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 3న ఒక వ్యక్తి వచ్చి నవంబర్ నెల 21న కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలోని భాస్కర రావు పేట ఎస్.బి.ఐ ఏ.టి.ఎం. వద్ద ఏ.టి.ఎం. నుండి డబ్బులు తీసుకునే క్రమంలో ఎవరో ఒక వ్యక్తి వచ్చి తన కార్డును ఏ.టి.ఎం.లో పెట్టి అది రావడం లేదని పక్కనే ఉన్న బ్యాంకు కు వెళ్లి ఫిర్యాదు చేయమని చెప్పినట్లు, చెప్పి వచ్చేలోగా అతని కార్డు నుండి డబ్బులను డ్రా చేసుకుని అతను వెళ్లిపోయినట్లు, దీనిపై బ్యాంకు లో ఫిర్యాదు చేసి అనంతరం అర్జెంటు పనిపై ఊరు వెళ్లి ఈ నెల 3న మంగళవారం విజయవాడ వచ్చి జరిగిన సంఘటనపై కృష్ణలంక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సదరు ఘటనపై కృష్ణలంక పోలీస్ వారు కేసు నమోదు చేసి సంఘటనా స్థలం పరిశీలించి సాంకేతిక ఆధారాల ద్వారా అనుమానితుడిని గుర్తించి అతని కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు కృష్ణలంక క్రైమ్ ఎస్.ఐ. వారి సిబ్బందితో కలిసి నిన్న అనగా గురువారం పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలో అనుమానిత వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించగా నిందితుడు ఎన్టీఆర్.జిల్లా, విజయవాడ వాంబే కాలనికి చెందిన చింతల సురేష్ బాబు (47) గుర్తించారు. విజయవాడకు చెందిన సురేష్ బాబు పదవ తరగతి వరకు చదువుకుని ట్రాక్టర్ల ఇంజన్ మెకానిక్ గా పనిచేస్తున్నట్లు ఈ క్రమంలో చెడు వ్యసనాలకు, జల్సాలకు అలవాటు పడి తన జల్సాల కోసం పని చేయగా వచ్చిన డబ్బులు సరిపోక పోవడంతో ఏదైనా సులువుగా డబ్బులు సంపాదించి జల్సాలు చేదాం అనుకుని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడవుగా 2017 సంవత్సరంలో తన జల్సాల కోసం డబ్బులు తీయడానికి ఏ.టి.ఎం. వద్దకు వెళ్ళగా తన ఏ.టి.ఎం. కార్డులో డబ్బులు లేకపోవడంతో ఆ సమయంలో అక్కడకు వచ్చిన వృద్ధుడు డబ్బులు తీసిపెట్టమని అడుగగా వెంటనే డబ్బులు తీసి డబ్బులతోపాటు నకిలీ కార్డును ఇచ్చి పంపించి వేసి తరువాత ఏ.టి.ఎం. కార్డు నుండి డబ్బులు తీసుకుని జల్సాలు చేసాడు. చింతల సురేష్ బాబు ఈ నేరాన్ని తన ప్రవృత్తి గా మార్చుకుని వివిధ ఏ.టి.ఎం. ల వద్ద తిరుగుతూ అమాయక ప్రజలను గమనించి వారికి సహాయం చేస్తున్నట్లు వారిని ఏమార్చి వారి ఏ.టి.ఎం. కార్డులను మార్చి వాటి నుండి డబ్బులను తీసుకు వెళ్ళిపోయేవాడు. ఈ విధంగా సుమారు 25 కు పైగా నేరాలు చేశాడు. విజయవాడలోనే కాకుండా తెలంగాణా, కోదాడ, హుజూర్ నగర్, సూర్యాపేట, తెనాలి, గుంటూరు, నూజివీడు, కృష్ణా జిల్లా తాడేపల్లి గూడెం, రావులపాలెం, అమలాపురం, భీమడోలు వుయ్యూరు, కంకిపాడు, నందిగామ, కడప, నంద్యాల మొదలగు ఏరియాలలో ఏ.టి.ఎం. ల వద్ద అమాయకుల వద్ద నుండి ఏ.టి.ఎం. కార్డులను మార్చి డబ్బులను తస్కరించేవాడు. ఈ నేరాలు చేయడానికి తన వద్ద అన్ని బ్యాంకులకు చెందిన అన్ని రకాల ఏ.టి.ఎం. కార్డులను ఉంచుకున్నాడు. ఈ క్రమంలో నిందితుడుని విచారించిన సమయంలో నిందితుడు కృష్ణ లంక పోలీస్ స్టేషన్ తోపాటు, వన్ టౌన్, భవానిపురం, ఇబ్రహీంపట్నం, తెలంగాణా రాష్ట్రంలోని హుజూర్ నగర్, కోదాడ ప్రాంతాలలో ఏ.టి.ఎం. ల వద్ద అమాయకుల వద్ద నుండి ఏ.టి.ఎం. కార్డులను మార్చి డబ్బులను తీసుకున్నాడు. ఈ కేసులలో నిందితుడి వద్ద నుండి సుమారు రెండు లక్షల రూపాయల నగదు, 78 ఏ.టి.ఎం. కార్డులను స్వాదీనం జరిగింది. నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎస్.ఎస్.వి.నాగరాజు, ఎస్.ఐ. ఏ.సూర్యనారాయణ, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్స్ జి ప్రవీణ్ కుమార్, ఎం. విజయసారథి నాయక్‌లను పోలీస్ కమిషనర్, పోలీస్ అధికారులు అభినందించారు.

# ఎన్.టి.ఆర్.జిల్లా హోంగార్డ్స్ సమస్యల పరిష్కరించడం లక్ష్యంగా "వెల్ఫేర్ మీటింగ్"





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** ఎన్.టి.ఆర్.జిల్లా హోంగార్డ్స్ సిబ్బంది వృత్తిపరమైన, వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తూ పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా, సిబ్బంది సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలనే ఉద్దేశంతో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు స్వయంగా గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాలులో నగరంలోని హోంగార్డ్స్ సమస్యలపై వెల్ఫేర్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమీషనర్ హోంగార్డ్స్ యొక్క సమస్యలను గురించి అడిగారు. ఈ క్రమంలో మరణించిన/ పదవీవిరమణ చేసిన వాటికి ఇచ్చే వన్డే కాంట్రిబ్యూషన్ ఐదు లక్షల నుండి ఏడు లక్షల రూపాయల పెంచాలని అడిగిన హోంగార్డుకు సదరు విషయంపై త్వరిత్తగతిన చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు, అదేవిధంగా వారు ఎక్కడ నివాసం ఉంటున్నారో వారికి దగ్గరలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేసారు. వృధాప్య పెన్షన్, పిల్లల చదువుల నిమిత్తం విద్యాదీవెన) మొదలైన ప్రభుత్వ పధకాలు వచ్చేలా ప్రయత్నం చేయడం జరుతుందని తెలియజేసారు. అదేవిధంగా కానిస్టేబుల్ పరీక్షలకు సన్నదమయ్యే హోంగార్డ్స్ లకు ఫ్రీ కోచింగ్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ సిబ్బందితో మాట్లాడుతూ హోంగార్డ్స్ పోలీసులలో ఒక బాగమని, మీ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ శాంతి బాధ్రతల సమస్య తలెత్తిన సమయంలో అందరూ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని, బందోబస్త్, ఎస్కార్ట్ విధులు పట్ల చాల అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది మానసికంగా, శారీరకంగా ఫిట్ గా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామాలు అలవరచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే వృత్తిపరంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు గౌతమీ షాలి, కృష్ణ మూర్తి నాయుడు, హోంగార్డ్స్ కమాండెంట్ టి.ఆనంద బాబు, హోంగార్డ్స్ డి.ఎస్.పి. కె. వి. ఎస్. ఎన్.పరమేశ్వర రావు, హోంగార్డ్స్ ఆర్.ఐ. సుధాకర్ రెడ్డి, సుమారు 200 హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మంది వ్యక్తులుకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో గురువారం 2వ, 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 11 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్‌లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు 4 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మిగిలిన 7 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## మాజీ హోంమంత్రి వసంతను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మాజీ హోం శాఖ మంత్రి వసంత నాగేశ్వరావుని ఇటీవల కంటికి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు ఐతవరంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొండపాటి విజయ్, కోడూరు మనోజ్ కుమార్ (కన్నా), చిట్లూరి రంగా తదితర పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి దత్త సాయి మందిరంలో ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీలక్ష్మి దత్త సాయి మందిరంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విక్కుర్తి పెళ్లి రోజును పురస్కరించుకుని శ్రీ లక్ష్మి దత్త సాయి మందిరంలోని బాబా వారిని,దత్తాత్రేయ స్వామి వార్ల ను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు.ఆలయ కమిటీ సభ్యులు విక్కుర్తి శ్రీనివాస్ జయలక్ష్మి దంపతులను, సోదరుడు రాంబాబు ను దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీనివాస్ దంపతులు కేక్ కట్ చేసి పెళ్లి రోజు వేడుకలను జరుపుకున్నారు.

# తెలుగు సంస్కృతికి ప్రతిబింబం రంగవల్లులు

### మచిలీపట్నంలో ముగ్గుల పోటీలలో పాల్గొని బహుమతుల గెలుచుకోండని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : తెలుగు వారి సంస్కృతికి ప్రతిబింభంగా నిలిచే రంగవల్లుల పోటీలో మహిళలు పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్లో ప్రపంచ స్థాయి వేదికగా చేసుకుని నిర్వహించే ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొని లక్ష విలువైన బహుమతులు గెలుచుకోవాలన్నారు. ఈ మేరకు సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ముగ్గుల పోటీలకు సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. మొదటి బహుమతిగా రూ.25 లక్షలు, రెండో బహుమతిగా రూ.15 లక్షలు, మూడో బహుమతిగా రూ.10 లక్షలు, నాలుగో బహుమతి రూ.5 లక్షలు, ఐదో బహుమతి రూ.2 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇవే కాకుండా మరో 100కి పైగా బహుమతులు అందించనున్నారని నిర్వాహకులు సందీప్ తెలిపారు. జనవరి 4, 5 తేదీల్లో 6వ తరగతి విద్యార్థుల నుండి 10వ తరగతి విద్యార్థులకు హిందూ కాలేజీ ఆవరణలో వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8, 9, 10 తేదీల్లో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శంకర్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో వెల్స్పున్ ఫ్రాంచైజీ ఓన్డ్ ఎక్స్ క్లూజివ్ స్టోర్

**విజయవాడ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** వినూత్న హోమ్ టెక్స్ టైల్ ఉత్పాదనల్లో అంతర్జాతీయ అగ్రగామి అయిన వెల్స్పున్ భారతదేశం అంతటా ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాల్లో తన ప్రత్యేక ఎఫ్ఓఎఫ్ఓ (ఫ్రాంచైజ్ ఓన్డ్ ఫ్రాంచైజ్ ఆపరేటడ్) స్టోర్‌లతో తన ఉనికిని బలోపేతం చేసుకుంటూనే ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడలో ఉన్న ఈ స్టోర్ వెల్స్పున్ ప్రతిష్టాత్మక బ్రాండ్ క్రింద హోమ్ టెక్స్‌టైల్ ఉత్పాదనలకు సంబంధించి ప్రీమియం స్టోర్‌గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఫ్రాంచైజ్ ఓన్డ్ ఫ్రాంచైజ్ ఆపరేటడ్ మోడల్ అనేదిఫ్రాంచైజీల యాజమాన్యంలో ఫ్రాంచైజీచే నిర్వహించబడే ప్రత్యేకమైన సింగిల్-బ్రాండెడ్ స్టోర్‌లను కలిగి ఉంటుంది. ఈ మోడల్ వెల్స్పున్తన పరిధిని విస్తరించడానికి, తన లక్ష్య వినియోగదారులతో అనుసంధానం అయ్యేందుకు, విజయవాడ సహా వివిధ నగరాల్లో ప్రీమియం నాణ్యత గల హోమ్ టెక్స్ టైల్ ఉత్పత్తులను వినియోగదారులకు అందించడానికి వీలు కల్పిస్తుంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 33-35 స్టోర్‌లతో, వెల్స్పున్ ఎఫ్ఓఎఫ్ఓ అవుట్‌లెట్‌లు విలువ, వినూత్నత, శైలిని మిళితం చేసే క్యూరేటెడ్ షాపింగ్ అనుభవాన్ని అందిస్తాయి. వెల్స్పున్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు విజయవాడ వెల్స్పున్ ఎఫ్ఓఎఫ్ఓ స్టోర్ఫ్రాంచైజీ యజమాని రాఘవ్ తొండెపు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ ప్రత్యేకమైన స్టోర్ బీఎర్రెడ్డి నగర్ లో అన్ని హోమ్ టెక్స్ టైల్ అవసరాలకు వన్-స్టాప్ గమ్యస్థానంగా ఉంటుంది. బెడ్ లినెన్స్, రగ్గులు, తివాచీలు, తువ్వాళ్లు, కర్టెన్లు, దిండు కవర్లు నుండి పరుపులు, దుప్పట్లు వరకు వివిధ ఉత్పాదనల విస్తృత కలెక్షన్ ను అందిస్తోంది. మేము మా కస్టమర్‌లకు సౌలభ్యం, నాణ్యత, శైలిని మిళితం చేసే అగ్రశ్రేణి, ప్రీమియం ఉత్పత్తులను అందించడానికి కట్టుబడి ఉన్నాం, వారి ఇళ్లను మరింత అందంగా తీర్చిద్దుతాం" అని అన్నారు. విజయవాడ లోని ఎఫ్ఓఎఫ్ఓ స్టోర్ విభిన్న ప్రాధాన్యతలు, స్టైల్స్ ను అందించడం ద్వారా వెల్స్పున్ బ్రాండ్ ద్వారా హోమ్ టెక్స్ టైల్ ఉత్పాదనల ప్రత్యేక కలెక్షన్ ను అందిస్తుంది. స్టోర్ విలాసవంతమైన, స్టైలిష్ బెడ్ లినెన్‌లు, మృదువైన,తడిని పీల్చుకునే టవల్స్ నుండి అధునాతన రగ్గులు, తివాచీలు, సున్నితమైన కర్టెన్‌లు, దిండు కవర్ల వరకు విస్తృతమైన గృహాలంకరణ ఉత్పాదనలను అందిస్తుంది. అంతేగాకుండా ఈస్టోర్ అధికనాణ్యత కలిగిన పరుపులు, దుప్పట్లను కూడా అందిస్తుంది.వినియోగదారులకు సౌకర్యం, మన్నికను నిర్ధారిస్తుంది. ప్రపంచస్థాయి డీలక్స్ ఉత్పత్తులను అందించడానికి వెల్స్పున్అంకితభావం ప్రతి ఉత్పాదనలోనూ స్పష్టంగా కనిపిస్తుంది.ఇది తన వినియోగదారుల జీవన నాణ్యతను పెంచడానికి బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. భారతదేశంలోని వివిధ నగరాల్లోని ఎక్స్ క్లూజివ్ ఫ్రాంచైజ్ ఓన్డ్ ఫ్రాంచైజ్ ఆపరేటడ్ స్టోర్‌లు ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూనే ఉన్నాయి.నాణ్యత, వినూత్నత, శైలి, సౌకర్యాల అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా హోమ్ టెక్స్ టైల్ ఉత్పాదనల సమగ్ర ఎంపికను అందిస్తోంది.





**వెల్స్పున్ గురించి :** వెల్స్పున్ అనేది వెల్స్పున్ లివింగ్ లిమిటెడ్ (డబ్ల్యూఎల్ఎల్) అనుబంధ సంస్థ. ఇది హోమ్ టెక్స్‌టైల్స్‌లో అంతర్జాతీయ అగ్రగామి. డబ్ల్యూఎల్ఎల్ అనేది 3.6 బిలియన్ల డాలర్ల భారతీయ బహుళజాతి సంస్థ అయిన వెల్స్పున్వరల్డ్‌లో భాగం. ఇది 50కి పైగా దేశాలలో పటిష్ఠ ఉనికిని కలిగి ఉంది. అగ్రశ్రేణి అంతర్జాతీయ రిటైలర్లకు ఇది ప్రాధాన్య భాగస్వామి. వెల్స్పున్తన పోర్ట్‌ఫోలియోను జాతీయంగా, అంతర్జాతీయంగా విస్తరించడంలో దూసుకెళ్తోంది. హోమ్ టెక్స్ టైల్ కు సంబంధించి భారతదేశఅతిపెద్ద రిటైల్ పంపిణీ నెట్‌వర్క్‌ను పటిష్ఠం చేస్తుంది.

డబ్ల్యూఎల్ఎల్ కింద, వెల్స్పున్వ్యూహాత్మకంగా ఫ్లోరింగ్, అధునాతన టెక్స్‌టైల్స్‌లో సమగ్ర గృహ ఉత్పాదనలను అందిస్తోంది. సంస్థ అధునాతన టెక్స్ టైల్స్విభాగం భారతదేశఅతిపెద్ద స్పన్-లేస్ కేంద్రాన్ని నిర్వహిస్తుంది, వెల్స్పున్ ఫ్లోరింగ్ తన వినూత్న వినియోగదారుల ఉత్పాదనలకు ప్రసిద్ధి చెందింది. భారతదేశంలో మూడు అత్యాధునిక కేంద్రాలతో, వెల్స్పున్తన ఉత్పత్తుల తిరుగులేని ప్రపంచ పంపిణీని నిర్ధారిస్తుంది. క్రియేటింగ్ షేర్డ్ వాల్యూ (సీఎస్వీ) సూత్రం ద్వారా మార్గనిర్దేశం చేయబడి, పర్యావరణం, కమ్యూనిటీలకు ప్రయోజనం చేకూర్చే సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలకు వెల్స్పున్మద్దతు ఇస్తుంది. భారతదేశానికి సంబంధించి వెల్స్పున్యొక్క విజన్ ప్రీమియం బ్రాండ్, 'ఫ్యాబ్రిక్ ఆఫ్ హ్యాపీ హోమ్స్' గా పేరొందిన 'స్పేసెస్,' సరసమైన నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన 'వెల్స్పున్' బ్రాండ్ లను కలిగిఉంది. ఈ బ్రాండ్‌ల ద్వారా, వెల్స్పున్గృహాలను మార్చడం, ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల జీవితాలను మెరుగుపరుస్తోంది, నాణ్యత, సౌకర్యాన్ని అందరికీ అందుబాటులో ఉంచుతోంది.

# టీడీపీ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గుమ్మడిదుర్రు ఆడబిడ్డ



## కందుల కల్పనను ఘనంగా సత్కరించిన పొన్నం బాలాజీ పొందూరు శ్రీనివాసరావు

పెనుగంచిప్రోలు, మేజర్‌న్యూస్ : నూతనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా ఎన్నికైన కందుల కల్పనని స్థానిక గుమ్మడి దుర్రు టీడీపీ నేతలు పొన్నం బాలాజీ, విజయలక్ష్మి, పొందూరు శ్రీనివాసరావు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు పొన్నం బాలాజీ మాట్లాడుతూ మన గ్రామ ఆడబిడ్డ జిల్లా సమైక్య అధ్యక్షు రాలుగా చేపట్టటం ఎంతో ఆనందకరమని, కల్పనా డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలని రాష్ట్ర లోనే జిల్లా ని మొదటి స్థానం లో ఉండేలా కృషి చెయ్యాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని తెలిపారు. పొందూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ గుమ్మడిదూరు గ్రామ ఆడబిడ్డ అయినటువంటి కల్పనా కి జిల్లా సమైక్య అధ్యక్షురాలు జిల్లా స్థాయిలో మంచి పదవి రావటం ఎంతో ఆనంద కరమని తను ఈ గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని ఆశిస్తున్నాన్నామని అన్నారు. ఆమె మరెన్నో ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డీసీసీ ప్రెసిడెంట్ యార్లగడ్డ విశ్వనాథం, మండేపూడి రామ్మోహన్ రావు, కంచెటి సత్యనారాయణ, రమేష్, రాంబాబు, సామినేని రాంబాబు గుమ్మడిదూరు తెలుగు యువత సామినేని సైదేశ్వరరావు ఫ్రెండ్స్ మండల ఐటీడీపీ కన్వీనర్ ఆలూరు శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధేయ వాదులు ఏకం కావాలి

## మహనీయుల జ్ఞాపకాలను కాపాడుకుందాం

## మన వారసత్వ సంపన్నతను కాపాడుదాం



విజయవాడ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ : గాంధేయవాదులు ఏకం కావాలని, మన వారసత్వ సంపన్నతను కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉందని ఏపీ సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షుడు నీలం రాంబాబు నాయుడు, జాతీయ అధ్యక్షుడు చందన్ పాల్, మేనేజింగ్ ట్రస్టీ షేక్. హుస్సేన్ అన్నారు. గురువారం విజయవాడ జింఖాన గ్రౌండ్ లో ఏపీ సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో సామాజిక సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారణాసి(కాశీ) లో 1948 లో సర్వ సేవా సంఘ్ 12.89 ఎకరాల సొంత స్థలం కొనుగోలు చేసిందన్నారు. ఆ స్థలంలో మహనీయులు మధుర జ్ఞాపకాలతో కూడిన గాంధీ సామాజిక సేవా కుటీర సముదాయాలు(సర్వ సేవా సంఘ్ కాంప్లెక్స్) సుమారు 42 పురాతన కట్టడాలను, మహనీయుల జ్ఞాపకాలను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కూల్చివేసి, ఆ స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. ఈ ఘటన ను ప్రతిఘటిస్తూ దేశ వ్యాప్తంగా గాంధేయ వాదులంతా ఏకమై సత్యా గ్రహ దీక్ష చేస్తున్నారని తెలిపారు. వారణాసి లో 100 రోజుల సత్యా గ్రహ దీక్షలు జరుగుతున్నాయని, దీనిలో భాగంగానే మన విజయవాడ జింఖాన గ్రౌండ్ లో ఉదయం 6 గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు ఒక రోజు దీక్ష చేపట్టామని చెప్పారు. ఏపీలో గాంధేయ వాదులను ఏకం చేసి సామాజిక సత్యాగ్రహ దీక్ష చేపట్టామని అన్నారు. మన స్వతంత్ర సాధించుకునే క్రమంలో ఎన్నో ఆయుధ, సాయుధ, శాంతియుత పోరాటాలు జరిగాయని, వాటి ద్వారా మహాత్మా గాంధీజీ, ఆచార్య వినోభా భావే, సుభాష్ చంద్రబోస్, చంద్ర శేఖర్ ఆజాద్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, సరోజిని నాయుడు, లాల్ బహదూర్ శాస్త్రి, జయప్రకాష్ నారాయణ్ లాంటి ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన స్వాతంత్రం లో మనం అనుభవిస్తున్నామన్నారు. వారు వదిలిన వెళ్లిన జ్ఞాపకాలను మెల్లమెల్లగా చెరిపేసుకుంటున్నామని అన్నారు. అందుకే మనమంతా ఏకమై, మనవంతు కర్తవ్యంగా మన ప్రజలను, ప్రభుత్వాలను జాగృతం చేసి మహనీయులు మనకు వారసత్వం విడిచి వెళ్లిన సామాజిక, సాధికారిక చిహ్నాలను, వారి మధుర జ్ఞాపకాలను సంరక్షించుకోవాలని చెప్పారు. ఇదే అందరి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల గాంధేయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టరీత్యా స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా నమోదు చేయాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లాలో లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టంను పటిష్టంగా అమలు చేయుట జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జి.గీతాబాయి కానూరులోని అద్వయ ఫీటల్ మెడిసిన్ స్కాన్ సెంటర్ కేంద్రంను పర్మిషన్ నిమి త్తము సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం పరిధిలో నమోదు చేయవలసినదిగా తెలియజేశారు. ఎవరైనా లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అవసరమైతే ఐఎంఏ గుర్తింపును కూడా రద్దు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా జిల్లాలో తక్కువ లింగ నిష్పత్తి గల ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రజలలో అవగాహన కల్పించటం జరుగుతుందని తెలియజేశారు. స్కానింగ్ కేంద్రాలకు సంబంధించిన అనుమతులన్నీ కచ్చితంగా ఉండాలని తెలియజేశారు. స్కానింగ్ కేంద్రాల వారు తమ కేంద్రాలకు వచ్చిన గర్భవతులు యొక్క పూర్తి వివరాలను, అనుమతిని తీసుకొని మాత్రమే స్కానింగ్ నిర్వహించవలెనని తెలియజేశారు. ప్రతి గర్భవతి యొక్క వివరాలను ఫారం – ఎఫ్ అప్లికేషను ద్వారా ఆన్లైన్ చేయవలెను అని తెలియజేశారు. ముఖ్యంగా గర్భవతులు, వారి సంబం ధీకులు స్కానింగ్ కేంద్రాలకు వెళ్లి ఆడ,మగ అని తెలుసుకోరాదని తెలియజేశారు. లింగ నిర్ధారణ చేయుచున్న వారి సమాచారం తెలిపినచో వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచి ఆయా కేంద్రాలపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే కమిషనర్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ప్రభుత్వం వారి ఆదేశానుసారం జిల్లాలో ఉన్న వైద్యశాల లు, నర్సింగ్ హోమ్స్, పాలి క్లినిక్స్, డెంటల్ క్లినిక్స్, లాబొరేటరీలు, ఫిజియోథెరపీ క్లినిక్స్, తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ వైద్య, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం –2002 పరిధిలో నమోదు చేయవలసినదిగా కోరినారు. పై తెలిపిన సంస్థల వారందరూ తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఏపీ.జిఓవి.ఇన్‌లో ఆన్లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయవలసిందిగా కోరారు. అలా నమోదు చేయకుండా ఏర్పాటు చేసినటువంటి సంస్థలపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు పీ హెచ్ సీ,సూపర్వైజర్ రాజు పాల్గొన్నారు.

## జి.కొండూరులో వోల్టేజ్ సమస్య నివారణకు చర్యలు

### ఏఈ షఫీ వెల్లడి



జి.కొండూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోలో వోల్టేజ్ సమస్య నివారణకు స్థానిక విద్యుత్ శాఖాధికారులు చర్యలు చేపట్టారు. టమాటా మార్కెట్ సెంటర్ లో నూతన ట్రాన్స్ ఫార్మర్ ను అమర్చారు. స్థానికుల ఫిర్యాదు మేరకు విద్యుత్ శాఖ ఏఈ షఫీ వెంటనే స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐ వెంకటేశ్వర రావు, లైన్మెన్ జార్జి, అసిస్టెంట్ లైన్మెన్ వేములకొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోతురాజుకు గ్రామ పొంగళ్లులో విప్, ఎమ్మెల్యే



నందిగామ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్: పట్టణ శివారు అనాసాగరం మున్నేరు పంట కాలువ వద్ద వెలసి ఉన్న పోతురాజు గురువారం గ్రామ పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ క్రమంలో విప్ ఎమ్మెల్యే తంగిరాలను గ్రామస్తులు దుశ్శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాలతో స్వాగతించారు. మేళతాలలు,



మంగళ వాయిద్యాలతో గ్రామస్తులు ఊరేగింపుగా పోతురాజు సన్నిధికి చేరుకుని పొంగళ్లు పొంగించి నైవేద్యం అర్పించారు.

## విజయవాడ - అవనిగడ్డ కరకట్టపై రైతులు రాస్తారోకో



పామర్రు డిసెంబర్ 5 మేజర్ న్యూస్: తాము పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం గ్రామానికి చెందిన రైతులు విజయవాడ అవనిగడ్డ కరకట్ట రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించారు. తాము పండించిన 1262 రకం ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సేవా కేంద్రాల వద్దకు వెళితే 1262 కొనుగోలు చేయమని మాకు ఆదేశాలు లేవని చెప్తున్నారని, మిల్లర్లతో మాట్లాడుకుని వస్తే ఆన్లైన్ చేస్తామంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన తహసీల్దార్ కుసుమ కుమారి సంఘటనా స్థలానికి చేరుకుని రైతులకు హామీ ఇవ్వడంతో వారు రాస్తారోకోను విరమించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం.అర్జున్ రాజు ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా తమ సిబ్బందితో కలసి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999